బీఆర్ఎస్ నాయకుడికి తలసాని పరామర్శ

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 15: మోండా డివిజన్ బండిమెట్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనాథ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల శ్రీనాథ్ అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం బండిమెట్‌లోని అతడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని శ్రీనాథ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు నాగులు, రాములు, మహేష్ యాదవ్, సత్యనారాయణ, జయరాజ్, అమర్ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సవీన్ సౌడ తెలిపారు. నారాయణగూడలోని సెంట్రల్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపస్‌లోని ఆర్ట్స్ కళాశాల, సైన్స్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ఈ శిబిరాలకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు తరలివచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

20న సింగపూర్‌లో మహిళా సదస్సు

రవీంద్రభారతి, ఏప్రిల్ 15: యునైటెడ్‌నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏ) సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పి.వినయ్‌కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఈనెల 19న సదస్సులో పాల్గొనేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

హారతి ఇచ్చి పద్మారావును ఆహ్వానిస్తున్న మహిళలు

వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావు

అభివృద్ధి చేశాం..ఓటేయండి

కలిసొచ్చిన పార్సిగుట్ట నుంచే పజ్జన్న ప్రచారం ప్రారంభం

- బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- గడప గడపకు ప్రచార కార్యక్రమం
- భారీ ఆధిక్యతతో ఎంపీగా విజయం ఖాయమని పజ్జన్న ఉద్ఘాటన

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 15: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ తన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రతిసారి తనకు కలిసొచ్చిన బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్ట నుంచే ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం బౌద్ధనగర్ డివిజన్‌లో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్న ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ, ఆడపడుచులు హారతి ఇస్తూ తమ ఓటు కారుకేనని ఘంటాపథంగా స్పష్టం చేశారు. పార్సిగుట్ట, సంజీవపురం, అశోక్‌నగర్, మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన పద్మారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో అసెంబ్లీ ఎన్నికలలో తనకు ఏ విధంగా అండగా నిలిచారో ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో అండగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత పదేళ్లలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ కార్యకలాపాల నిర్వహణలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపానని గుర్తు చేశారు. 50 ఏండ్లల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తుకారాంగేట్ ఆర్‌యూబీ నిర్మాణం, సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాట్లు, వివిధ ప్రాంతాల్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణం, కుట్టి వెల్లోడీ ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణం, లాలాపేట, అడ్డగుట్టల్లో నూతన ఆసుపత్రి భవనాల నిర్మాణం, లాలాపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం, మంచినీటి ఎద్దడి నివారణ, సీవరేజ్ సమస్యల పరిష్కారం, నాలా వలన ఎదురవుతున్న ఇబ్బందుల నివారణ వంటి వివిధ అంశాలన్నీ పరిష్కరించామని వివరించారు. తమ పనితీరు పరిశీలించి తమకే ఓటు వేయాలని కోరారు. పలు బస్తీల సంక్షేమ సంఘాల నేతలు, కులసంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ పద్మారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, లింగాని లక్ష్మీప్రసన్న, రాసురి సునీత, బీఆర్ఎస్ నాయకులు రామేశ్వర్‌గౌడ్, కిరణ్‌గౌడ్, గంగాపురం ఆంజనేయులుగౌడ్, కంది నారాయణ, రాజేశ్, యాద క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న పద్మారావు

పార్సిగుట్టలో ఓటరుకు అభివాదం చేస్తున్న పద్మారావు

ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్లు, స్థానిక మహిళలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

నివేదిత గెలుపునకు కృషి చేయాలి

బొల్లారం,ఏప్రిల్ 15:కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఈ నెల 17న సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ సోమవారం కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధానార్చకులు పరశురామ్ శర్మ, రవీంద్రాచార్యులు ఎమ్మెల్యేకు ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. – అమీర్‌పేట్

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

సొసైటీ అధ్యక్షులతో మాట్లాడుతున్న శ్రీగణేశ్

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 15: కంటోన్మెంట్ ఐదో వార్డు మహేంద్రా హిల్స్‌లోని రవి కో సొసైటీలో పలు కాలనీల సొసైటీ ప్రెసిడెంట్‌లు, కాలనీ వాసులతో సోమవారం కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను అభ్యర్థి శ్రీ గణేష్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...స్థానికంగా నెలకొన్న సమస్యలైన తాగునీరు, రోడ్లు, గృహ నిర్మాణాల అనుమతులు తదితర సమస్యలను తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానిన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, నాయకులు బల్వంత్‌రెడ్డి, పలు కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు, దేవాదాయ అధికారులు

శ్రీరామ నవమికి ఏర్పాట్లు పరిశీలన

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 15 : ముషీరాబాద్ చౌరస్తాలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆవరణలో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 17న నిర్వహించే కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను సోమవారం వారాసిగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి, ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, దేవాలయ ఈఓ శ్రీనివాస్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలతలు కల్యాణం నిర్వహించే ప్రదేశాన్ని, ట్రాఫిక్‌ను పరిశీలించారు. దేవాలయం ఎదురుగా ఆరు బయట, ప్రధాన రహదారిపై వేదిక ఏర్పాటు చేసి, ప్రజల సమక్షంలో జరుగనున్న కల్యాణానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారన్నారు. ట్రాఫిక్ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సికింద్రాబాద్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు జీ.పవన్‌కుమార్ గౌడ్ అధికారులను కోరారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు ఏసూరి మహేశ్, లక్ష్మీపతి, శ్రీనివాస్ గౌడ్, పుష్పంత్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, శివ, శ్రీనివాస్, వెంకట్, గోవింద్‌లు పాల్గొన్నారు.

అవగాహన : హైదరాబాద్ జిల్లా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కంటోన్మెంట్ బోర్డు సీఈఓ ఆధ్వర్యంలో ఎస్‌వీఈఈపీ (సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) పై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. కంటోన్మెంట్ ఐదో వార్డు వాసవీనగర్, బాలాజీకాలనీ, కాకాగూడ, బ్రూక్ బాండ్, ప్రియ కాలనీ, జూపిటర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రముఖ సామాజిక వేత్త తేలుకుంట సతీష్ గుప్తా , కంటోన్మెంట్ సిబ్బంది రవి, సంతోష్, ఓం ప్రకాశ్‌లు పాల్గొన్ని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సతీష్ గుప్తా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఓటు లేని వారు ఓటర్స్ హెల్ప్ లైన్ అప్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో ఓటరు కార్డును దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. – మారేడ్‌పల్లి

జన్మదిన వేడుకలు: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ జన్మదినం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ, ఓయూజేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భారీ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గౌనింటి వినోద్‌కుమార్, చక్రవర్తి నాగరాజు, వెంకటేశ్, గోపి, రమేశ్, రఘు, కుమార్; వినోద్, లాలు, శివ, నవీన్ చందు, కిరణ్, అశ్విత్, రాము, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. – ఉస్మానియా యూనివర్సిటీ

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 15: వేసవి కాలంలో కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బస్తీలు, కాలనీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ...సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం మహేంద్రాహిల్స్‌లో మీడియాతో మాట్లాడుతూ...కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరినట్లు తెలిపారు.

హైదరాబాద్ నగరంతో పాటు, కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

నేడు బిరుదురాజు రామరాజు జయంతి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 15: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో 16న మంగళవారం సాయం త్రం జానపద సాహిత్యోద్ధారకుడు డాక్టర్ బిరుదురాజు రామరాజు 99వ శతజయం తి సభ నిర్వహిస్తున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉడయవర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బిరుదురాజు రామరాజు స్మారక పరిశోధక పురస్కారాన్ని విద్యావేత్త డాక్టర్ కంచి విజయలక్ష్మికి ప్రదానం చేసి సత్కరించనున్నట్లు వెల్లడించారు.

వీఎస్‌టీ తరలింపును నిరసిస్తూ ధర్నా..

ముషీరాబాద్, ఏప్రిల్ 15: వీఎస్‌టీ కంపెనీ కార్మికులకు ఎటువంటి బెనిఫిట్స్, ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా పరిశ్రమను తుప్రాన్‌కు తరలించడం అన్యాయమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డీ చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
కంపెనీ యాజమాన్యం, యూనియన్లు కుమ్మక్కై కా ర్మిక చట్టాలకు విరుద్ధంగా వీఎస్‌టీని తరలిస్తున్నారని ఆరోపించారు. సోమవారం కంపెనీ గేటు వద్ద వీఎస్‌టీ వర్కర్స్ ఐఎన్‌టీయూసీ విభాగం కార్మిక నాయకులు కె.రాజు, డి.పా ల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కంపె నీ తూప్రాన్‌కు తరలించడంతో కార్మికులు వంద కిలోమీటర్లు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్మికులకు ఆరు ఇంక్రిమెం ట్లు, బెనిఫిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బేగంపేట్, ఏప్రిల్ 15: రోడ్లపై వాహనాలు నడిపించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ ఎన్ వెంకటేశ్వర్లు సూచించారు. ట్రాఫిక్ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం బేగంపేట్‌లోని శ్రీశక్తి హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజ్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు– నివారణ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...యువత అధికంగా ఓవర్‌స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లలో వెళ్తు ప్రమాదాలకు గురవుతున్నట్టు గుర్తించామన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. 2023లో హైదరాబాద్ నగరంలో 56 లక్షల బైక్‌లు రోడ్లపై తిరుగుతుండగా అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించకుండా తిరిగినట్టు వెల్లడించారు. యువత ప్రధానంగా నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశక్తి కాలేజ్ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు తదితరులు

సేంద్రియంపై..అవగాహన

ప్రకృతి వార్షికోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న నటి హిమజ

అమీర్‌పేట్, ఏప్రిల్ 15: మెరుగైన ఆరోగ్యం కోసం సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తుల వైపు ప్రజలు దృష్టి సారిస్తుండడం మంచి పరిణామమని సినీ నటి హిమజ పేర్కొన్నారు. ఎస్ఆర్‌నగర్‌లో సేంద్రియ ఉత్పత్తుల సంస్థ 'ప్రకృతి' తొలి వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు, ఆకుకూరల పెంపకం పట్ల అవగాహన పెంచుకుంటున్న చాలా మంది కేవలం సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగిస్తుండడం చూస్తున్నామన్నారు. 'ప్రకృతి' సంస్థ సీఈవో రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సేంద్రియ పద్ధతులను అవలంబిస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ఉండేలా మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ కామెడీ షో నటులు దొరబాబు, రైజింగ్ రాజు, శాంతిస్వరూప్‌లు తమ స్కెట్లతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు జాఫర్, సాదిక్, షేక్, మనుగోలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బొల్లారం: కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్ బజార్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు,సీనియర్ నాయకులు, మురళి,రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

డబ్బున్న వారికే పోటీ చేసే అవకాశం

తెలంగాణ ప్రజాపార్టీ ఆవిర్భావంలో ఉద్యమకారులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 15: తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం పునాదిగా తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపార్టీ ఆవిర్భవించింది. 'పార్లమెంట్ ఎన్నికలు – ఉద్యమకారుల కర్తవ్యం, తెలంగాణ పునర్నిర్మాణం – సామాజిక న్యాయం, ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ ఆవిర్భావం – ఆవశ్యకత' అనే అంశాలపై తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, రాయదాస్ మంతెన, ప్రొఫెసర్ రామకృష్ణ, డాక్టర్ నలిగంటి శరత్, ఎన్‌వీ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా సమాజానికి సేవ చేయాలనుకునే నాయకులకు రాజకీయ అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా పాలనాపరమైన అవకాశాలు కల్పించలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బున్న వారికే పోటీ చేసే అవకాశాలు కల్పిస్తున్నారని వాపోయారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజాస్వామ్యం అంతరించి, రాచరికం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అందుకే డబ్బులు లేని రాజకీయాల వైపు నూతనంగా నాయకత్వాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనుంచి అన్ని ఎన్నికలలో సర్పంచ్ నుంచి ఎంపీ వరకు పోటీ చేయాలని నిర్ణయించారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని, పార్టీ విధి విధానాలు, కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

ప్రచారం: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని బొల్లారం జనప్రియ బంగ్లాస్‌లో సోమవారం బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ,బీజేపీ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి,ఎన్నికల ప్రచారం చేపట్టారు.రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కిరణ్ కుమార్,జైనపల్లి శ్రీకాంత్,నర్సింగ రావు,సాయి ప్రసాద్ పాల్గొన్నారు. – బొల్లారం

అంబేద్కర్ గొప్ప మానవతా వాది

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 15: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 'కల్చరల్ నైట్ – అంబేద్కర్ ఫోక్ మ్యూజిక్ ఫెస్టివల్'ను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారులు అంబేద్కర్‌ను స్మరిస్తూ తమ గళాలను వినిపించారు. అంబేద్కర్ ఆకాంక్షించిన రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలపై పాటలు పాడారు. ఈ సందర్భంగా భారత్ జోడో అభియాన్ తెలంగాణ కో కన్వీనర్ కన్నెగంటి రవి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మానవతా వాది అని కొనియాడారు. కుల, మత, లింగ, వర్గ బేధాలు లేకుండా అందరికీ సమానమైన హక్కులు ఉండాలని రాజ్యాంగ సభలో పోరాడాలని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి, పేదలను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో రాజ్యాంగాన్ని మార్చే కుయుక్తులు పన్నుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించి, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల వాదులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న భారత్ జోడో అభియాన్ తెలంగాణ కో కన్వీనర్ కన్నెగంటి రవి